


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబరు 7, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-


## యాదాద్రిలో ఓపెన్ ప్లాట్స్ పై ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లలో గుబులు!







**కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో**

**యాదాద్రిలో పెట్టిన పెట్టుబడులు విలువ**

**పెరిగేనా? లేదా?? అన్న భయాందోళనలు !**

**యాదాద్రి పరిసరాల్లో వేలాది వెంచర్లు లక్షలలో**

**కస్టమర్లు వేల కోట్లకు పైగా పెట్టుబడులు.!**

**యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం సిద్ధించగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ దేవాలయం రాష్ట్రంలో ఉండాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ "సంకల్పంతో" కృషితో యాదాద్రి దివ్య క్షేత్రంగా నిర్మాణ పనులు చేపట్టి అద్భుత కట్టడాలతో నిర్మించిన "యాదాద్రి టెంపుల్ కు "మాస్టర్ ప్లాన్ తో( వై.టి.డి.ఏ) యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీతో యాదాద్రి టెంపుల్ కు ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో రాజాపేట్" వంగపల్లి" మల్లాపూర్"రాయగిరి"ఇలా అనేక గ్రామాలను కలుపుకొని మాస్టర్ ప్లాన్ తో 150 ఫీట్ల ఫోర్ లైన్ రోడ్స్"ప్రెసిడెంట్ షూట్ నిర్మించి" ఆధునిక బస్టాండ్ నిర్మాణాలు చేపడుతూ.! యాదగిరిగుట్ట ప్రాంతం లోని తొమ్మిది గుట్టలను "నవగిరులుగా.! అభివృద్ధికి శ్రీకారం చుట్టి" నరసింహ అభయ అరణ్యం.! శ్రీ మహా విష్ణు అవతారాలు ప్రతిబింబించేలా హర్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేశారు.! నవ గిరిలో భాగంగా ఒక గుట్టను వేద పాఠశాలలకు కేటాయించి.! పనులు ప్రారంభించారు.!రాయగిరి రైల్వే స్టేషన్ ను యాదాద్రి రైల్వే స్టేషన్ గా మార్చి.! ఎం.ఎం.టీ.ఎస్ కు శ్రీకారం చుట్టి యాదాద్రి దివ్య క్షేత్రానికి హైదరాబాద్ నగరం నుంచి అరగంటలో యాదాద్రి పుణ్యక్షేత్రానికి చేరుకునేలా.! అతి సమీపంలో టూరిజం హబ్ గా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి.! బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మించి అక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి.! యాదాద్రి టెంపుల్ సరౌండింగ్ లో త్రిబుల్ ఆర్ (రీజినల్ రింగ్ రోడ్డుకు) రోడ్డు మార్కింగ్ పెట్టి బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి రాయగిరి చెరువుకు నీళ్లు మళ్లించి.! రాయగిరి చెరువును "మినీ ట్యాంక్ బండ్ గా" అభివృద్ధి చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి యాదాద్రి టెంపుల్ కు తెలంగాణ ప్రజలకు ఎన్నో అభివృద్ధి హామీలను కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది రెండు పర్యాయాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ యాదాద్రి టెంపుల్ కుఎన్నో నిధులు వేచించి ఆలయాన్ని కంప్లీట్ చేశారు.! మాస్టర్ ప్లాన్ ( వై టి డి ఏ) పనులు పెండింగ్లో ఉన్నాయి ఈ పనులపైనే తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఇతర రాష్ట్రాల్లోని అనేకమంది ప్రజలు ఓపెన్ ప్లాట్స్ పై ఇన్వెస్ట్ చేశారు వారి పరిస్థితి ఏమిటి.! తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడంతో ఇన్వెస్ట్ చేసిన ప్రజలు భయాందోళనలో



ఉన్నారు.! యాదాద్రి కి కేసీఆర్ అమలుపరిచిన పనులు కొత్త ప్రభుత్వం చేపడుతుందా! లేదా.! అనే ఆలోచనతో వేలాది వెంచర్ లలో లక్షలాదిమంది వేలకోట్ల పెట్టుబడిదారులు భయాందోళనలో ఉన్నారు.! ఇన్వెస్ట్ చేసిన లక్షలాదిమంది ప్రజలకు నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇవ్వాలని.! ఇటు" రియల్ ఎస్టేట్ యజమానులు"మార్కెటింగ్ ఏజెంట్లు" ఇన్వెస్టర్లు కోరుకోవడం విశేషం.! నూతన ప్రభుత్వం యాదాద్రి దివ్య క్షేత్రంలోని మిగిలిన కార్యక్రమాలను పూర్తి చేయాలని లక్షలాదిమంది ఇన్వెస్టర్లు కోరుకుంటున్నారు నూతన ప్రభుత్వం తన కార్యచరణ ఎలా ఉంటుందో వేచి చూడాలి.! యాదాద్రి వార్త ప్రతినిధి గణేష్ సాగర్



### దేశంలోని ప్రతి తల్లితో కలిసి పని చేయాలని కోరుకుంటోంది

- జాతీయ శక్తిని బలోపేతంపై కన్నీటి పర్యంతమయిన కిమ్ జోంగ్
- తల్లులంతా ఎక్కువ మంది పిల్లల్ని కనాలని విజ్ఞప్తి
- భావోద్వేగానికి గురయిన మహిళలు



రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధమైంది. కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పి) నేతగా ఎన్నికైన రేవంత్‌రెడ్డితో గురువారం మధ్యాహ్నం 1.04 గంటలకు గవర్నర్ తమిళిసై ప్రమాణ స్వీకారం చేయిస్తారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రమాణ స్వీకారం అనంతరం రేవంత్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, ఇతర హామీల అమలుపై ప్రకటన చేయనున్నారు. ఈ వేదికపైనే ఆయా గ్యారంటీలకు సంబంధించిన ఫైల్‌పై రేవంత్ సీఎంగా తొలి సంతకం చేసే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

## నేడే పట్టాభిషేకం

హైదరాబాద్: సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం కోసం ఎల్బీ స్టేడియంను ముస్తాబు చేశారు. భారీ వేదికను సిద్ధం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకలతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, టీపీసీసీ సీనియర్ నేతలు వేదికపై ఆసీనులు కానున్నారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు టీపీసీసీ వర్గాలు తెలిపాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం డీజీపీ రవిగుప్తాతో కలసి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు.

కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ఇతర ప్రముఖులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా అన్నీ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్టేడియంలో తాగునీరు, ఇతర సౌకర్యాలన్నీ కల్పించాలని సూచించారు. వివిధ రాష్ట్రాల సీఎంలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొంటున్న నేపథ్యంలో వారి కోసం ప్రత్యేకంగా గ్యాలరీలను సిద్ధం చేయాలని.. వాహనాల పార్కింగ్, బందోబస్తు విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిశాక రేవంత్‌రెడ్డి నేరుగా సచివాలయానికి చేరుకుని.. తన చాంబర్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర సీనియర్ ఐఏఎస్ అధికారులతో సమావేశమై రాష్ట్రంలో పాలన పరిస్థితులు, ఇతర అంశాలపై సమీక్షించే అవకాశం ఉంది.



## ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమే

- తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను వదులుకోరు..
- ఎన్నికల్లో అనుకోని ఫలితాలు రావడం సహజం..
- తమ పార్టీ పుట్టిందే పోరాటాల నుంచి, పోరాటాలు తమకేం కొత్త కాదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన మాట్లాడుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం

రాజన్న సిరిసిల్ల

తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్, బీఆర్ఎస్.. ఆ రెండింటిని ప్రజలు వదులుకోరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే..




### అమెరికాలో భారత్ చేపట్టిన తన హత్య కుట్ర విఫలమైంది

- అదే రోజున పార్లమెంట్‌పై దాడి.!
- భారత్‌కు పన్నూ బెదిరింపులు
- సిక్స్ ఫర్ జస్టిస్ ఉగ్రసంస్థ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూ భారత్‌కు మరోసారి హెచ్చరికలు
- కశ్మీర్-ఖలిస్థాన్) విభాగం పన్నూకి ఆదేశాలు ఇచ్చినట్లు భారత నిఘా సంస్థలు గుర్తింపు

## మిగ్‌జాం తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- పీసీసీ అధ్యక్షుడు కాబోయే సిఎం రేవంత్‌రెడ్డి
- ప్రాణనష్టం జరగకుండా చూడాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన
- పలు ప్రాంతాల్లో ధాన్యం రాశులు తడిసిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది
- ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దృష్టిపెట్టాలి

హైదరాబాద్

మిగ్‌జాం తుపాను ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓ ప్రకటనలో అధికారులకు సూచించారు. లోతట్టు, ఏజెన్సీ ప్రాంతాల్లో జనజీవనం స్తంభించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పలు ప్రాంతాల్లో ధాన్యం రాశులు తడిసిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోందని, ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దృష్టిపెట్టాలని, ఎక్కడికక్కడ రైతులకు అండగా నిలిచి అవసరమైన సహాయ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, యాదాద్రి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, హైదరాబాద్,





## శంకర్‌పల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

శంకర్‌పల్లి: డిసెంబర్ 06: (వార్త మిర్రర్ న్యూస్): గుర్తుతెలియని మృతదేహం లభించిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధి రైల్వే ట్రాక్ పక్కన లేగసి విలేజ్ వెంచర్ దగ్గరలో మృతదేహాన్ని గుర్తించామన్నారు. మృతుడి ఒంటిపై తెలుపు రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, కుడి చేయి మణికట్టుపై కుమార్ అని వ్రాసి ఉందని తెలిపారు. మృతుడికి 35 ఏళ్ల వయసు ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సిఐ పేర్కొన్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు కోరారు.



## జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు(ఎం)లో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 06 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు నిర్వహించిన బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు, ఉపాధ్యాయుల బృందం,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యపాల్ ఆకస్మిక మరణం కార్మిక వర్గానికి తీరని లోటు
## "సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 06 : గ్రామ పంచాయితీ కార్మికులకు , ఇతర కార్మిక వర్గానికి పెండం సత్యపాల్ చేసిన సేవలు మరువలేనివని ,ఆయన మరణం కార్మికులకు తీరని లోటు అని సిఐటియు(%జఄుఖ%) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు.కొరటికల్ గ్రామపంచాయతీ సీనియర్ కారోబార్ పెండెం సత్యపాల్ మంగళవారం రోజున ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం జరిగింది.వారి యొక్క పార్థివ దేహాన్ని వారి స్వగ్రామం కొరటికల్ ,ఆత్మకూరు(ఎం) మండలంలో సందర్శించివారి యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.శ్రద్ధాంజలి ఘటించిన వారిలో గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (%జఄుఖ%) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సి పి ఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్దన్,యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, ఉపాధ్యక్షులు ఆడెపు స్వామి,మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, మండల అధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య, ఉపాధ్యక్షులు రేగటి శ్రీను, మండల కార్యదర్శి జ్ఞానేశ్వర్, పంది స్వామి, బిజ్జల విజయ్ కుమార్, భూశిపాక భాను, కోమిరే దామోదర్, లలిత, కల్వల లక్ష్మయ్య, మేడే యాదయ్య ఆత్మకూర్ (ఎం) మండలం లోని గ్రామాలపాల్గొన్నారు.



## శంకర్‌పల్లి లో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

శంకర్‌పల్లి: డిసెంబర్ 06: (వార్త మిర్రర్ న్యూస్): భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం శంకర్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా జరిగింది. పట్టణ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. లిటిల్ స్టార్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు వారు దుప్పట్లు పంపిణీ చేశారు. సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజిత్ కుమార్, ఉపాధ్యాయులు అశోక్, ఆనంద్, నాయకులు శ్రీశైలం యాదవ్, శంకర్ పాల్గొన్నారు.



## మాజీ మంత్రిని మర్యాద పూర్వకంగా
## కల్సిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 06 : హైద్రాబాద్లోని కుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెల్పిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.



## అంబేద్కర్ కు ఘన నివాళులు

చిట్యాల వార్తా మిర్రర్:1956 డిసెంబర్ 6 బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు అయిన శివనేనిగూడెంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని శివనేనిగూడెం కాంగ్రెస్ పార్టీ నిర్వహించడం జరిగింది.గోంద్ర మహేందర్ రెడ్డి, ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల మహాలింగం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నబోయిన నాగరాజు, యువజన నాయకులు. దాదె ఉపేందర్ రెడ్డి, చొప్పరి లింగస్వామి యాదవ్, రుద్రవరం మల్లేష్,నరసింహ యాదవ్, రుద్రవరం నరసింహ, రుద్రవరం రఘు, రుద్రవరం రవీందర్,రుద్రవరం శ్రీకాంత్, రుద్రవరం మధు, రుద్రవరం నవీన్, రుద్రవరం వినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఓయూలో ఘనంగా అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు
## అర్పించిన భారస నాయకుడు రామ్ నర్సింహా గౌడ్

సికింద్రాబాద్,వార్త మిర్రర్ డిసెంబర్ 6.. భారత రాజ్యాంగం నిర్మాత డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా భారస అద్వర్యంలో ఒస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భారస రాష్ట్ర నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రలో నూతనంగా నిర్మించిన సచివాలయానికి అంబెడ్కర్ పెట్టిన మహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్టం లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు శ్రమించిన నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో భారస పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## మన సేవా సమితి ఆధ్వర్యంలో
## అంగన్వాడి చిన్నారులకు పలకల పంపిణీ
### మన సేవాసమితి అధ్యక్షులు వేణుగోపాల్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబరు 6కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు మన సేవా సమితి ఆధ్వర్యంలో మన సేవా సమితి అధ్యక్షులు వేణుగోపాల్ పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ప్రగతికి పునాదులు, వారి అభిన్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రతి చిన్నారులకు పౌష్టికాహారం అందే విధంగా చూడాల్సిన భాద్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ, మన సేవా సమితి సభ్యులు సైదులుగౌడ్, రాజేష్, మణేమ్మ, అయాలు శాంతమ్మ, లక్ష్మి, పిల్లలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ప్రపంచంలోనే రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి
## మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతిని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క కులానికి మతానికి,చెందినవాడు కాదని అందరివాడు అని, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి, ప్రజల అవసరాలతో హక్కులను, తెలిపిన మహా నాయకుడు అని, ప్రభుత్వ ఉద్యోగాల్లో, ఎవరికి ఎంత రిజర్వేషన్లు ఉండాలో ఎంత వేతనాలు తీసుకోవాలో సమాజంలో ఎలా నేర్చుకోవాలో అని, కొనియాడారు....ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ,కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, ఏర్పుల పరమేష్,ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం,బొబ్బలి రామ్ రెడ్డి, ,జంపాల వెంకన్న , పోకల యేసు,పాల శివ, చేపూరి సుదర్శన్ , రేముడల మధు,జిట్ట చిన్నస్వామి, కొసనం అశోక్, దేశపాక రాజేష్, గంగాపురం గణేష్, నూనె శ్రీకాంత్,పోషబోయిన నరసింహ,తాండూరు చంద్ర , దామనూరి సైదులు, చొల్లేటి శ్రీకాంత్, నూనె శ్రీను, రేముడల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు ుకుల రహిత సమాజం కోసం జీవితాన్ని అంకితం చేసిన డా,బీ.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పని చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష రూపాలను ఎండగట్టడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, చంద్రమౌళి, కెవిపిఎస్ జిల్లా నాయకులు బొడ్డు బాబురావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు,జి, రమేష్,కిరణ్ ,పోకల జెరూం ప్రసాద్ ,బోడ శ్రీను,పాల క్రిష్ణ,గ్యార మారయ్య,సైదులు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



## బడుగు,బలహీన వర్గాల ఆశజ్యోతి అంబేద్కర్
### ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

నడిగూడెం, డిసెంబర్,6(వార్త మిర్రర్ )డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నడిగూడెం మండల కేంద్రంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రజలు స్వేచ్ఛ,సమానత్వ సౌభ్రతత్వం తో మన్నన కలుగుతున్నారని, ఆయన ఆశయాలతో ప్రజలంత ముందుకు పోవాలని రాజ్యాంగ ప్రతిఫలాలను ప్రజలంతా చెవిచూస్తున్నారని అన్నారు, కార్యక్రమంలో ఎంఎస్ రాష్ట్రపతి కత్తి వెంకటేశ్వర్లు, ఏపూరి సుధీర్ ,దున్న శ్రీనివాస్, విజయ్, సత్యనారాయణ, ఉపాధ్యాయులలు , ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు



## తుఫాను ప్రభావం పై మండల స్థాయి అధికారులతో సమావేశం
### ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

నడిగూడెం, డిసెంబర్,6(వార్త మిర్రర్ )నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులల్లో కురిసిన వర్షాలకు ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల అధికారులతో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు,ఇంకా తుఫాన్ ప్రభావం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ,వ్యవసాయ పనులు కొనసాగుతున్నందున రైతులు కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని కళ్ళల్లో దాన్యానికి తడవకుండా జాగ్రత్తపరచుకోవాలని, సంబంధిత అధికారులు మండలంలోని ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులకు గమనిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్, ఎంపీడీవో ఎస్ డి ఇమామ్, ఎంపీ ఓ లింగారెడ్డి,ఏఎస్ఐ జగన్నాథం, ఎంపీ ఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు



## జాతీయస్థాయి ఎంపికైన విద్యార్థులను సన్మానించిన
### లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు బాలల సైన్స్ హైదరాబాదులో జరిగిన పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో ఎంపిక అయినారు, భూక్య సలోని మరియు గైడ్ టీచర్ కళ్యాణి సమక్షంలో రూపొందించిన వాడి పడేసిన సిగరెట్ పీకలతో కాలుష్యం పీక నొక్కుదాం అనే ప్రాజెక్టును జాతీయ స్థాయిలో ఎంపిక చేశారు, ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రెటరీ మారుపాక నగేష్ విద్యాశాఖ జేడి మదన్మోహన్ విద్యార్థులని అందించారు, ఇట్టి విద్యార్థులను లంబాడకుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో వారి టీంను మరియు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇలాంటి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు,భూక్యా మోహన్ నాయక్, శేఖర్ నాయక్, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి : పెరుమాళ్ల ప్రమోద్ కుమార్
## అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం
## మునుగోడులో భారతరత్న అంబేద్కర్ కు ఘన నివాళులు
## అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో నివాళులుమునుగోడు,

వార్త మిర్రర్ (డిసెంబర్ 06) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం,వివిధ దళిత సంఘాల అధ్వర్యంలో చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు.నేటి యువత అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు..ఈ కార్యక్రమములో సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్,పెరుమాళ్ల ప్రతాప్,ఇండ్ల నాగరాజు,బోళ్ల సైదులు,ముచ్చపోతుల శ్రీకాంత్,దాసరి సాయి,శిర్గమళ్ళ రమేష్,ముచ్చపోతుల తరుణ్,పెరుమాళ్ల ప్రణయ్ కుమార్,బెల్లపు రాజు,దుబ్బ రవి,ఈద ప్రవీణ్,చింతపల్లి శంకర్,గోలి భాను,రెడ్డిమళ్ల వెంకట్,చిలుముల గోపి,గాలి జీవన్,బెల్లపు ప్రసాద్,చింతపల్లి వంశీ, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్ రాజన్ కు స్వాగతం పలికిన ఓయూ రీసర్చ్ స్కాలర్ తప్పెట్ల ప్రవీణ్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ఉస్మానియా యూనివర్సిటీపీహెచ్డీ స్కాలర్ తప్పెట్ల ప్రవీణ్ కుమార్ ఘన స్వాగతం పలికి ఆమెకు పుష్పగిచ్చిన అందించి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తప్పెట్ల ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## అంబేద్కర్ కృషివల్లే అందరికీ సమాన అవకాశాలు అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి గ్యార శేఖర్

చిట్యాల వార్తా మిర్రర్:అంబేద్కర్ కృషివల్లే దేశంలోని బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు వచ్చాయని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి గ్యార శేఖర్ అన్నారు. చిట్యాల పట్టణంలోని మహనీయుల కూడలిలో అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని బిఎస్పీ, అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, కాన్సిరాం సిద్ధాంతాలను ప్రతి గడపకు చేరవేసే విధంగా అంబేద్కర్ వారసులుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన జీవితాన్ని అంకితం ఇవ్వడంతో పాటు నలుగురు పిల్లలు మరణించిన లెక్కచేయకుండా ఈ సమాజంలోని అసమానతలను రూపుమాపడం కోసం తుది శ్వాస వరకు కృషి చేశారని తెలిపారు. దాని ఫలితంగానే నేడు బడుగులందరూ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో పాలుపంచుకునే అవకాశం లభించింది అన్నారు. పూలే అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యం అన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించి సమసమాజ స్థాపన కోసం కృషి చేసినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులు గద్దపాటి రమేష్, కార్యవర్గ సభ్యుడు గ్యార మారయ్య, చిట్యాల పట్టణ అధ్యక్షులు ఔరెండి ప్రశాంత్, మండల నాయకులు గాదె ఎల్లేష్ , నాయకులు అన్నమల్ల సైదులు, పోకల జొరూంప్రసాద్, బహుజన గాయకుడు గాదె శ్రీహరి, పెద్ద కాపర్తి బిఎస్పి నాయకులు ఏర్పుల తిరుమలయ్య, మాచర్ల యాదగిరి, సిహెచ్.తిరుమలయ్య, సిహెచ్.సంజీవ, సిహెచ్.వెంకటేష్, నేరడ గ్రామ స్వేరో నాయకుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కీ"శే వంగరి లత ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో మిత్రుడు సురపల్లి రాజేష్ అక్క కీ"శే వంగరి లత ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వంగరి లత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పొట్ట జనార్ధన్, తడబోయిన శీను, దాచేపల్లి ఉమాశంకర్, వార్త మిర్రర్ రిపోర్టర్లు ఏలే భాస్కర్, సంగిశెట్టి ధనంజయ్, బీఆర్ఎస్ మండల నాయకుడు రాసాల వెంకటేష్, బిజెపి మాజీ మండల వంగరి రఘుపతి తదితరులు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చింతపల్లి మాల మహానాడు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి

చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 6 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం చింతపల్లి చౌరస్తాలో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చింతపల్లి మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా కోశాధికారి బండి కార్తీక్ మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ సదానందం, జిల్లా మాల మహానాడు కోశాధికారి, రెండు మండలాల ఇన్చార్జి బండి కార్తీక్, బండి సైదులు, బండి లక్ష్మీకాంత్, పంబలి యాదగిరి, పి. వెంకటేష్,సిహెచ్ ఆనంద్ కుమార్, ఎన్. లింగయ్య, పి మణి, నల్లవెల్లి ప్రభాకర్, ఎన్ .సైదులు, శ్రీరామ్, ఎన్. సురేష్, చింటు పాల్గొన్నారు.



## లాలాపేట్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని లాలాపేట్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్,గణేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీనివాస్, నాయకులు రవి, నూతన క్రాంతి, అభిషేక్, లడ్డు ముదిరాజ్, సృజన్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఫ్లోర్ లీడర్ కొశికె బలయ్య పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ నగర్ వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాణం ద్వారా దేశంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగిందని, నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శంకర్, నల్లవెల్లి వెంకటేష్, అల్లే రఘు,బచ్చిగళ్ళ నాగరాజు, హనుమంతు గౌడ్, ఉదయ్ కుమార్,నక్రముల్ల శ్రీను,కృష్ణ, సత్తయ్య, మోహన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



మోత్కూర్ వార్త మిర్రర్ డిసెంబర్ 6భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్. అంభేత్కర్ 67వ, వర్ధంతి సందర్భంగా బి జే పీ మోత్కూరు మండల ఉపాధ్యక్షులు గుదె మధుసూధన్ యాదవ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం లో జన్మించిన అంభేత్కర్ అంచెలంచెలుగా ఎదిగి భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా ఎదిగి పేదల కోసం నిరంతరం శ్రమించారన్నారు.



## బాలు నాయక్ విజయంతో మొక్కుగా అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టిన నాగటి లింగయ్య

చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 6 చింతపల్లి గట్టులక్ష్మి(మైసమ్మ) దేవస్థానం వద్ద దేవరకొండ నియోజకవర్గం నుండి నేనావత్ బాలునాయక్ విజయాన్ని పురస్కరించుకొని మంత్రివర్గంలో చోటు దక్కాలని అమ్మవారికి మొక్కుబడిగా కాంగ్రెస్ కార్యకర్త నాగటి లింగయ్య మైసమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు బుధవారంనాడు ప్రత్యేక పూజ నిర్వహించి టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి, ఎం పి టి సి సదానందం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,ఉపసర్పంచ్ సలీం, కాసారపు శ్రీనివాస్, ఎల్లెంకి రాధకిషన్, గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందు రవికుమార్, లష్కర్ జహంగీర్, ఎల్లేంకి శ్రీను, కొప్పుల శ్రీను, బండి సైదులు, అఫ్జల్, గుడెల్లి వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ఆమనగల్లు లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 6డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులుఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆమనగల్లు ఎంపీడీవో ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఒగ్గు మహేష్ ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించడం జరిగింది అలాగే భావి భారత నిర్మాత భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగాలని మహనీయులను ప్రతి ఒక్కరు వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ నాయకులు మీసాల రమేష్ ప్రచార కార్యదర్శి అబ్దుల్ హఫీజ్ రమేష్ అరుణ్ సాయి రాజు లండమ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీల కు జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం కల్పించాలి ఎస్ టి ఎస్ ఏ తాళ్ళ అజయ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6.. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ ఆధ్వర్యంలో ఓయూ లా కాలేజ్ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యమాలు విఫలం అవుతున్నట్లుగా అనిపిస్తుందని భేషజాలు వీడి రాజ్యాధికార సాధనకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ మాట్లాడుతూ 90 శాతం ఎస్సీ ఎస్టీ బీసీల పోరాట ఫలితంగా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడుతున్న ప్రభుత్వాలు సామాజిక కోణంలో అందరికీ సంపద పంపిణీ జరపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కులాలకు జనాభా ఆధారంగా సమాన ప్రాతనిధ్యం కల్పించాలని, ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యత సాధించి తెలంగాణలో రాజ్యాధికారం చేపట్టాలని దానికి అనుగుణంగా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నంద్రు నరసింహ,మాతంగి ఓదెలు, బూషిపాక గణేష్,విద్యార్థి నాయకులు ముదిగొండ రాజు, లింగంపల్లి మనోజ్, హరికృష్ణ,ప్రసాద్, విజయ్,మధు,నవీన్,జమదగ్ని, శ్రీకాంత్లి తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 06 : బుధవారం రోజు హైదరాబాద్ గచ్చిబౌలి ఎల్లా హొటల్లో నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి. రాష్ట్ర నాయకులు దైద రవీందర్.రాష్ట్ర నాయకులు చల్లూరు మురళీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 06 : హైదరాబాద్ గచ్చిబౌలి ఎల్లా హొటల్లో భారత రాజ్యాంగ నిర్మాత,దళిత,గిరిజన,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నల్గొండ నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి తదితర కాంగ్రెసు పార్టీ నాయకులు .



## కిష్టంపేటలో లో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ జానా స్వరూప గోపి, ఉప సర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అనుగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికకు అంబేద్కర్ చివరి వరకు పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమ కోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి, జాతీయోద్యమంలో దళిత నాయకుడు, వృత్తిరీత్యా న్యాయవాది, తత్వశాస్త్రవేత్త, మానవ శాస్త్ర అధ్యయనకర్త రచయిత అర్థశాస్త్రవేత్త పండితుడు సంపాదకుడు ఇలా అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నారు ఈ కార్యక్రమం లో సెక్రటరీ వేణుగోపాల్, వార్డ్ మెంబర్లు భూమగౌడ్, సిరిపురం, గాజంగి వెంకటేష్, బారసా గ్రామ శాఖ అధ్యక్షులు చిల్క శ్రీనివాస్, ఉపాధ్యక్షులు హరి క్రిష్ణ, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, మొరపు నారాయణ, బోగ నరేష్, భీమనాతి గంగరాజాం, అరవెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నేడు కొలువుదీరనున్న కొత్త సర్కార్

-మొదటి పేజి తరువాయి

స్పీకర్ ఎవరనేది తేలాక.. మరోసారి మంత్రి వర్గ విస్తరణ జరగనున్నట్లు తెలిసింది.

**ఢిల్లీ:** మంత్రి పదవి ఆశిస్తున్న కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో లాబీయింగ్ ప్రారంభించారు. తెలంగాణ మంత్రి వర్గంలో చోటు కోసం ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ఢిల్లీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, ప్రేమ్ సాగర్‌రావుతో పాటు పలువురు అధిష్ఠానం పెద్దలను కలిశారు. డీకే శివకుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు.. మంత్రి పదవుల్లో స్థానం కల్పించాలని కోరినట్లు సమాచారం. అధిష్ఠానంపైనే సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. డీకే శివకుమార్‌ను కలిసిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు.. మంత్రి పదవి కోసం విజ్ఞప్తి చేశారు. ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మర్యాదపూర్వకంగానే డీకేను కలిశానని, కాంగ్రెస్ అధిష్ఠానం మేరకు నడుచుకుంటామని తెలిపారు. మంత్రి పదవిని ఇస్తే తీసుకుంటా.. ప్రజలకు సేవ చేసేందుకే ఎమ్మెల్యేగా పోటీ చేశా.. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని శ్రీధర్‌బాబు తెలిపారు. అధిష్ఠానమే మంత్రి పదవుల్ని నిర్ణయిస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. నిన్న సీఎం ప్రకటన తర్వాత సీనియర్లందరికీ న్యాయం జరుగుతుందని ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. కాంగ్రెస్ నాయకులంతా కలిసి పని చేయాలని ఖర్గే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.



**తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉన్న ఎమ్మెల్యేలు ?**

1. సీఎం – రేవంత్ రెడ్డి
2. డిప్యూటీ సీఎం – భట్టి విక్రమార్క
3. దామోదర రాజనర్సింహ ( మాదిగ)
4. గడ్డం వివేక్ ( మాల)
5. సీతక్క( ఎస్టీ)
6. పొన్నం ప్రభాకర్(గౌడ్)
7. కొండా సురేఖ ( పద్మశాలి)
8. ఉత్తం కుమార్ రెడ్డి
9. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
10. కోమటి రెడ్డి వెంకట రెడ్డి
11. మల్ రెడ్డి రంగారెడ్డి
12. తుమ్మల నాగేశ్వర రావు ( ఖమ్మం)
13. దుద్దిల్ల శ్రీధర్ బాబు( బ్రాహ్మణ)
14. షబ్బీర్ ఆలీ
15. జూపల్లి కృష్ణారావు
16. శ్రీహరి ముదిరాజ్
17. వీర్లపల్లి శంకర్ (ఎంబిసి)

స్పీకర్ : రేవూరి ప్రకాశ్ రెడ్డి / శ్రీధర్ బాబు

**ప్రమాణస్వీకారానికి రావాలంటూ తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ**

హైదరాబాద్: కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడి తెలంగాణ ప్రజలకి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రజలంతా రావాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పోరాటం, అమరుల త్యాగం, సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అందరి ఆకాంక్షలు నెరవేర్చే ఇందిమ్మ రాజ్య స్థాపనకు సమయం ఆసన్నమైనదని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య, పారదర్శక పాలన అందించేందుకు బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనారిటీ, రైతు, మహిళ, యువత్ సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మీ అందరి ఆశీస్సులతో 2023 డిసెంబర్ 7న, మధ్యాహ్నం 1.04 గంటలకు హైదరాబాద్ ఎల్బీ సేడియంలో ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయబోతోందని రేవంత్ తెలిపారు. ఈ మహెూత్సవానికి అందరికీ ఇదే ఆహ్వానం అంటూ రేవంత్ లేఖ రాశారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో అధికారులు ఎల్బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రేపటి సభలో మూడు వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన వేదికపై రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు. లెఫ్ట్ సైడ్ 63 సీట్లతో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తున్నారు. రైట్ సైడ్ వీవీఐపీల కోసం 150 సీట్లతో వేదిక సిద్ధం చేయనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా 500 మందితో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గోండు, డప్పు, ఒగ్గు, బోనాలు, షేరీ బ్యాండ్ కళాకారులతో రేవంత్ రెడ్డికి స్వాగతం పలకనున్నారు. అమరవీరుల కుటుంబాల కోసం 300 సీట్లతో ప్రత్యేక గ్యాలరీ సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారుల కోసం 250 సీట్లతో మరో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు. ముప్పై వేల మంది సాధారణ ప్రజలు కూర్చొనే విధంగా ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్టేడియం బయట వీక్షించేందుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

# ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్

**శరవేగంగా సాగుతున్న సీఎం ప్రమాణ స్వీకార ఏర్పాట్లు**
**భద్రతపై ఉన్నతాధికారులతో సీఎస్ సమావేశం**
**రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులుగా ప్రమాణం**
**కేబినెట్ కూర్పుపై ఇప్పటికే స్పష్టత**



తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికోసం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న పనులను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పరిశీలించారు. డీజీపీ రవి గుప్తా, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ లతో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. శానిటేషన్ ఏర్పాట్లను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై ఎల్బీ స్టేడియంలో సీఎస్ శాంతికుమారి సమన్వయ సమావేశం నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులతో పాటు కాంగ్రెస్ నేతలు, సాధారణ పరిపాలన అధికారులతో చర్చించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉదయం 10:28 గంటలకు ఉంటుందని అధికారులు తొలుత చెప్పారు. అయితే, తర్వాత ఈ ముహూర్తాన్ని మధ్యాహ్నం 1.04 గంటలకు మార్చినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మంత్రులుగా 9 లేదా 18 మంది ఇదే వేదికపై ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని సమాచారం.

# ఇప్పుడు ఏం చేద్దాం...

-మొదటి పేజి తరువాయి

సుధాకర్ కూడా ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌కు బైబై చెప్పారు. మల్కాజిగిరి నుంచి నందికంటి శ్రీధర్ ది కూడా అదే పరిస్థితి. వారితోపాటు పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి జనగామకు చెందిన పొన్నాల లక్ష్మయ్య, మునుగోడు నుంచి పాల్వాయి స్రవంతి, మిర్యాలగూడ నేత అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, దేవరకొండ నాయకుడు బిల్యానాయక్ వంటి ప్రముఖులు కూడా ఎన్నికలకు కొన్నిరోజుల ముందే కాంగ్రెస్ ను వీడి అప్పటి అధికార పార్టీని ఆశ్రయించారు. బీజేపీ నుంచి కూడా చాలా మంది నాయకులు ఎన్నికల వేళ అనేక అంచనాలతో అధికార పార్టీని ఆశ్రయించారు. మానకొండూరుకు చెందిన కళాకారుడు, గాయకుడు దరువు ఎల్లన్న, హుజూర్ నగర్ కు చెందిన గట్టు శ్రీకాంత్ రెడ్డి, సిరిసిల్లకు చెందిన ముఖ్య నేత తుల ఉమ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్ ఆశించి భంగపడిన రాకేశ్ రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన అచ్చ విద్యాసాగర్ తదితరులది కూడా ఇప్పుడిదే పరిస్థితి. వైఎస్సార్టీపీ నాయకుడు గట్టు రామ చందర్ రావుతో పాటు, ఆ పార్టీ నేత, కళాకారుడు, గాయకుడు ఏపూరి సోమన్న కూడా గులాబీ గూటికి చేరారు. భవిష్యత్ కార్యాచరణపై వారంతా ఇప్పుడు తర్జనభర్జనలు పడుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి వచ్చినవారు మరీ ఇరకాటంలో పడ్డారు. పార్టీలోనే కొనసాగుతూ అధికార పార్టీ విధానాలపై పోరాడతారా లేదంటే తిరిగి హస్తాన్నే ఆశ్రయిస్తారా అన్నది వేచిచూడాలి. ఒకవేళ తిరిగి సొంతగూటికే చేరినా మునుపటి ప్రాధాన్యం లభిస్తుందా అన్నది సందేహమే. నామినేటెడ్ పోస్టులో, ఎమెల్సీ సీట్లో ఆశించి తిరిగివెళ్లినా పార్టీలో ఉన్న నేతలకే అవి రిజర్వ్ అయిపోయుంటే పరిస్థితి ఏంటన్నది కూడా ఆలోచిస్తున్నారు. కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల పదవుల్లో నియామకాల వరకూ వేచిచూడా లని కూడా కొందరు భావిస్తున్నారు. అయితే, తాము పార్టీపై కోపంతో బయటకు రాలేదని, చిన్నచిన్న అసంతృప్తులు, మన స్పర్థల కారణంగా పార్టీ వీడామని వారు చెప్తున్నారు. వారి భవిష్యత్ కార్యాచరణ ఏమిటన్నది మరికొన్ని రోజుల్లో తేలనుంది.

# కేబినెట్ పై కుదరని ఏకాభిప్రాయం

**హైదరాబాద్ :** తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలచుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగా రెండో శాసనసభను రద్దు చేసి.. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుకూలంగా ఎన్నికల సంఘం నివేదికతో గెజిట్ కూడా విడుదల అయింది. ఉదయం నుంచి దర్బార్ హాల్‌లో ప్రమాణస్వీకారం కోసం కావాల్సిన సరంజామా కూడా సిద్ధం చేశారు. ఇక, ప్రకటన వస్తుందని అనుకుంటున్న సమయంలో సీన్ మారింది. ఎమ్మెల్యే అభ్యర్థుల సీఎల్పీ నేత ఎంపిక నిర్ణయాన్ని అధిష్టానానికి అప్పగించారు ఎమ్మెల్యేలు. సీఎల్పీ సమావేశంలో సభ్యుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ పరిశీలకులు విషయాన్ని ఢిల్లీ పెద్దలకు పంపారు.అటు కొత్త సీఎం కాన్వాయ్ రెడీ చేశారు. మంత్రివర్గానికి అవసరమైన వాహనాలు కూడా సిద్ధం చేశారు. కానీ కాంగ్రెస్ మార్క్ రాజకీయంతో సీఎం ఎవరు అనేది నిర్ణయం జరగడం లేదు. తెలంగాణలో సీనియర్ల మధ్య పోటీ ఉండటంతో పార్టీ అధిష్టానం మరోసారి సంప్రదింపుల ద్వారానే తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు హస్తిన బాట పట్టారు.ఇప్పటికే సీఎంగా రేవంత్‌రెడ్డికి అధిష్టానం నుంచి లైన్ క్లియర్ వచ్చినప్పటికీ, డిప్యూటీ సీఎం, కీలక శాఖలు, స్పీకర్ పదవిపైనే పీటముడి వీడటం లేదు. పీసీసీ అధ్యక్ష పదవిపైనా సందిగ్ధత వీడటం లేదు. సీఎం పదవి రెడ్డి సామాజిక వర్గానికి అవకాశమిస్తే, పీసీసీ చీఫ్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి పదవులు ఎస్సీ, బీసీలకు ఇద్దామని కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్లు



సమాచారం. ఈక్రమంలోనే కీలక శాఖలపైనా సీనియర్ నేతలు పట్టుబడుతుంటంతో ఏకాభిప్రాయం పొసగడం లేదుఇదిలావుంటే బీసీ కోటాలో తనకు డిప్యూటీ సీఎం ఇవ్వాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ కోరుతున్నారు. అటు మొదటి నుంచి సీఎం పదవిపై ఆశలు పెట్టుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి అయితే ఒకే, లేదంటే సింగిల్ డిప్యూటీ సీఎం పోస్ట్ ఉండాలంటున్నారు భట్టి. ఒక్కటే డిప్యూటీ సీఎంతో పాటు కీలక శాఖపై భట్టి పట్టుపడుతున్నారు.మరోవైపు డిప్యూటీ వద్దంటే స్పీకర్ పదవి తీసుకోవాలని భట్టికి హైకమాండ్ సూచినట్లు తెలుస్తోంది. ఒకవేళ భట్టి విక్రమార్క స్పీకర్ ఛైర్ వద్దంటే మంథని నుంచి గెలుపొందిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అసెంబ్లీ స్పీకర్ పదవి కట్టబెట్టె ఇచ్చే యోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఇంతకాలం సీఎం పదవి కోసం ఎదురుచూస్తున్న మాజీ పీసీసీ చీఫ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, తనకు సీఎం ఇవ్వకపోతే తన సతీమణికి మంత్రిపదవి ఇవ్వాలంటున్నట్లు తెలుస్తోంది. ఇది అట్ల ఉంటే తెలంగాణలో పదవుల పంచాయితీ తేలకపోవడంతో హస్తిన బాట పట్టారు పార్టీ అబ్జర్వర్లు.తెలంగాణ కేబినెట్ కూర్పు కొలిక్కి రాకపోవడంతో పార్టీ ముఖ్యనేతలను అధిష్టానం ఢిల్లికి పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధిష్టానం క్లియరెన్స్ కోసం తెలంగాణ నేతలు ఎదురుచూపులు చూస్తున్నారు.

## ఇద్దరు సీఎంలను ఓడించిన వెంకటరమణారెడ్డికి కీలక బాధ్యతలు..?



**కామారెడ్డి:** ఇద్దరు ముఖ్య నేతలను ఓడించిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి అసెంబ్లీలో తొలిసారి అడుగుపెడుతున్నారు. ఆయనకు పార్టీ కీలక బాధ్యతలు అప్పగిస్తుందన్న అభిప్రాయం బీజేపీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. కామారెడ్డిలో ముఖ్యమంత్రిని, కాబోయే ముఖ్యమంత్రిని ఒకేసారి ఓడించడం ద్వారా చరిత్ర సృష్టించిన కేవీఆర్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ జాతీయ నాయకులు సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కొందరు ఫోన్ చేసి జెయింట్ కిల్లర్ అంటూ అభినందించారు. కేవీఆర్ నామినేషన్ వేయక ముందు నిర్వహించిన బైక్‌ర్యాలీ, సభల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆయన ఫాలోయింగ్‌ను చూసి ఆశ్చర్యపోయారు. కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కేవీఆర్‌ను మంత్రి వర్గంలోకి తీసుకునేలా ప్రయత్నిస్తానని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేంత మంది ఎమ్మెల్యేలు గెలవకపోవడంతో మంత్రిని చేసే అవకాశం లేకుండాపోయింది. అయితే బీజేపీ శాసనసభా పక్షంలో ఆయనకు బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఇద్దరు రాజకీయ ఉద్దండులను ఓడించిన వెంకటరమణారెడ్డికి కీలకమైన పదవి ఇవ్వాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. రాజకీయాల మీద, వ్యవస్థల మీద అవగాహన ఉన్న వెంకటరమణారెడ్డికి అవకాశం ఇస్తే ఆయన అసెంబ్లీలో ఆయా అంశాల మీద తన గళాన్ని గట్టిగా వినిపించగలరన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయమై శ్రేణుల్లో చర్చ సాగుతోంది.

## తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్.. రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్:** తెలంగాణలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్న వేళ గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేశారు. ఏడాది తర్వాత రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని జోస్యం చెప్పారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కాగా, రాజాసింగ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ఎక్కువ రోజులు ప్రభుత్వాన్ని నడపలేదు. ఒక్క ఏడాది మాత్రమే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది. ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం వస్తుంది. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం. రాజ్యాంగాన్ని మారుస్తానన్న కేసీఆర్‌నే తెలంగాణ ప్రజలు మార్చేశారు అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. మరోవైపు.. తెలంగాణ ముఖ్యమంత్రిగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రేపు(గురువారం) ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రేపు మధ్యాహ్నం 1:42 గంటలకు ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, రేవంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను కాంగ్రెస్ నేతలు, అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు, రేవంత్ ?ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దేశ నలుమూలల నుంచి వీఐపీలు విచ్చేయనున్నారు.

## ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమే

-మొదటి పేజి తరువాయి



ఇది స్వల్ప కాలం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో అనుకోని ఫలితాలు రావడం సహజం.. నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ పుట్టిందే పోరాటాల నుంచి, పోరాటాలు తమకేం కొత్త కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన మాట్లాడుతాం అని చెప్పారు. పవర్ పాలిటిక్స్‌లో అధికారం రావడం పోవడం సహజం. ప్రజలు మనకు కూడా రెండు సార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రలో కూడా రాణిస్తాం. సిరిసిల్లలో ఓటుకు డబ్బులు, మందు పంచనని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను అని కేటీఆర్ తెలిపారు.

**ఆ మాట ఇచ్చి నిలబెట్టుకున్నా: కేటీఆర్**

సిరిసిల్లలో ఓటుకు డబ్బులు, మందు పంచనని మాట ఇచ్చి నిలబెట్టుకున్నా.. ప్రజలు కూడా నా విశ్వాసాన్ని నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆయన నివాళుర్పించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పోరాటాలు మాకేం కొత్త కాదు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కోసం ప్రజల గొంతుకై మాట్లాడతాం. పవర్ పాలిటిక్స్‌లో అధికారం రావడం, పోవడం సహజం. నిరాశపడాల్సిన అవసరంలేదు. ప్రతిపక్ష పాత్రలో కూడా రాణిస్తాం" అని పేర్కొన్నారు.

## మిగ్‌జాం తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



-మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. భారీ వర్ష సూచన ఉన్నందున ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులను అప్రమత్తం చేయాలని, పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి ఆహారం, సురక్షిత నీరు అందేలా చూడాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, విద్యుత్, రహదారులు దెబ్బతినే పక్షంలో వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి కోరారు.



## వ్యక్తిత్వ వికాసం, జీవన సరళి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6కొందరు వ్యక్తులను చూడగానే మంచి అభిప్రాయం కలుగుతుంది. వారి ప్రసన్న వదనం, మాటకారితనం, చేతలు ఎదుటివారిని ఇట్టే ఆకర్షిస్తాయి. వారికి ఎదుటివారు ఎంతో గౌరవ మర్యాదలు ఇస్తారు. వారి కోసం ఏదైనా చేయాలనిపిస్తుంది. అందుకు కారణం వారి వ్యక్తిత్వం. బయటకు కనిపించే వ్యక్తిత్వం వల్ల ప్రథమ సమాగమంలో సానుకూల ముద్ర పడుతుంది. ఆ ముద్రను కాపాడుకోవలసిన బాధ్యత సైతం వారిపై ఉంటుంది. అయితే లోపలి వ్యక్తిత్వం సైతం సజావుగా ఉన్నప్పుడే సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. వ్యక్తిత్వం అన్నప్పుడు బయటకు కనిపించేదే అయితే అది నటన అవుతుంది. నాటకాలకు, సినిమాలకు నటన నప్పుతుంది. నిజ జీవితంలో ఎవరూ నటించకూడదు. అలా నటించేవారిని శ్రీకృష్ణ పరమాత్మ దంభాచారులు అన్నాడు.కొందరు మంచి వ్యక్తిత్వాన్ని బయటకు ప్రదర్శిస్తూ ప్రతికూల భావాలతో నిండి ఉంటారు. ద్వంద్వ వ్యక్తిత్వాల గురించి స్వామి వివేకానంద తమ సాహిత్యంలో కూలంకషంగా వివరిస్తారు.మనిషికి నిజ జీవితంలో మంచిగా జీవించాలా, చెడుగా జీవించాలా అన్న విషయాన్ని అనుసరించడంలో స్వతంత్రం ఉంటుంది. అంటే అతడు దేన్నయినా అనుసరించగలుగుతాడని భావం. ఓ చెడ్డ మనిషికి బాగుపడే అవకాశం ఎల్లప్పుడూ ఉంటుంది. రత్నాకరుడనే చోరుడు తన దుష్ట జీవన విధానాన్ని విడనాడి సన్మార్గ వర్తనుడయ్యాడు ఆదికవి వాల్మీకి గా ప్రసిద్ధి గాంచాడు.చాలామంది చెడు అలవాట్లతో బతుకుబండి లాగుతుంటారు. ఆ అలవాట్ల వల్ల తమకు మనస్తాపం కలుగుతున్నా వాటిని విడనాడటానికి మాత్రం ఇష్టపడరు. చెడు అలవాట్లను వదులుకొనేందుకు వాటిని మంచి అలవాట్లతో మార్పు చేసుకునే ప్రయత్నం చెయ్యాలంటారు మానసిక నిపుణులు. దుర్వ్యసనాల స్థానంలో మంచి అలవాట్లు ప్రవేశపెట్టినప్పుడు కాలగతిన మంచి ఫలితాలు తప్పక అందుతాయన్నది పరిశోధకుల భావన.మనిషి దినచర్య అనేక అంశాలతో కూడి ఉంటుంది. అది మంచి-చెడుల సమ్మేళన రూపం. ఏ గుణాలు ఎక్కువ ఉంటాయో ఆ ప్రాతిపదికన సమాజం మనిషి వ్యక్తిత్వాన్ని అలా అంచనా వేస్తుంది. అలవాట్లు సంస్కారాలుగా మారతాయి. తన సంస్కారాల వల్ల మనిషి మంచివాడిగానో చెడ్డవాడిగానో గుర్తింపు పొందుతాడు.ఉత్తమ సంస్కారాలు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి. సద్గుణవంతుడికే సమాజంలో గౌరవం ఉంటుంది. వ్యక్తి ముఖ వర్చస్సు, ఒడ్డు పొడుగు, శిరోజాలంకరణ, దుస్తులు, భాష, పరిశుభ్రత సమాజాన్ని ఆకర్షిస్తాయి. కొత్త ప్రదేశాల్లోనూ గౌరవం అందుతుంది. అయితే అటువంటి గౌరవం తాత్కాలికం. శాశ్వతమైన సమాజ ప్రేమను పొందాలంటే వ్యక్తిలోని ప్రేమ, కరుణ, విద్య, వినయ సంపద, సహాయపడే నైజం, శాంత స్వభావం వంటివి తోడ్పడతాయి. మొదటి చూపులో ఆకర్షించగల రూపం వల్ల సమాజంలో శాశ్వత గౌరవాదరాలు లభించవు. బాహ్యంలోని సానుకూలతలు అంతర్యంలోని సానుకూలతలతోఏకీభవించాలి. మనసు, వాక్కు చేతల ఏకీకరణగల వ్యక్తిత్వం వల్లనే మనిషి ఘనకార్యాలు చెయ్యగలుగుతాడు తప్ప అన్యమార్గాల వల్లకాదు. మనసా వాచా కర్మణా ఏకీభావం గల జీవన విధానం వ్యక్తిత్వానికి ఆభరణమవుతుంది. అప్పుడు మనిషి సమాజానికే కాదు- పరమాత్మకు సైతం ఇష్టుడవుతాడు. అతడి వ్యక్తిత్వ సౌరభం సమాజంలోను, అంతరాత్మ లోగిలిలోనూ సుగంధ పరిమళాలను వెదజల్లుతుంది.తిరుమల శంకర్




## రుచి శుచికి ప్రాధాన్యత పెరిగింది: ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్06:భోజన ప్రియులు విదేశీ సంస్కృతి పై ఆసక్తి చూపుతుండడంతో రెస్టారెంట్లు,తాజా కిచెన్ లు,టిఫిన్ సెంటర్ లపై మక్కువ పెరిగిందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మహేష్ నగర్ లో తాజా రెస్టారెంట్, టిఫిన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుచి,శుచికి ప్రాధాన్యత పెరిగిందని,నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారంలో రాణించాలని అన్నారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కాసం వెంకట హరి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికై బండారి లక్ష్మారెడ్డి మొదటిసారి మహేష్ నగర్ లోని తాజా కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని,డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుమార స్వామి,మహేష్ నగర్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తునికి మహిపాల్ రెడ్డి,కార్య నిర్వాహక కార్యదర్శి నర్సింగ రావు,పిర్జాది గూడ కార్పొరేటర్ రవీందర్,పైళ్ళ హరినాథ్ రెడ్డి,మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఓడిన ప్రజలతోనే ఉంటా:కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు: ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్

శంకర్‌పల్లి: డిసెంబర్ 06: ( వార్త మిర్రర్ న్యూస్): ఎన్నికలలో గెలుపోటములు సహజమని, ప్రజాతీర్పును గౌరవిస్తామని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. బుధవారం శంకర్పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన పై నమ్మకం ఉంచి 74 వేల 981 ఓట్లు వేసి నన్ను కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన చేవెళ్ల ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని భీమ్ భరత్ అన్నారు. తన వెంట నడిచిన నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలని తెలిపారు. భవిష్యత్తులోనూ చేవెళ్ల ప్రజాలతోనే ఉంటామని ప్రజల కోసమే వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా పని చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ అందించి, ఆశీర్వదించినందుకుధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో చేవెళ్ల నియోజకవర్గంలో మునుముందు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నాయకులు ఇజాస్, కాశీనాథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, రాజు గౌడ్, నర్సింలు, నాగభూషణం, ప్రవీణ్ కుమార్, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, మహమ్మద్ హుస్సేన్, నసీరుద్దీన్ పాల్గొన్నారు.



## నవభారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 06జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయ సాధన వెన్నంటి ఉండి నడిపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు ఎండి.అజిమ్ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేని బడుగు బలహీన వర్గాల కొరకు అంబేద్కర్ అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి కార్యక్రమం అంబేద్కర్ కార్యక్రమ చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు ,కార్యక్రమంలో వెలిచాల సత్యనారాయణ, వెగ్యరపు శ్రీహరి, అల్లకొండ లింగగౌడ్, పుంద్ర నారాయణ రెడ్డి, పులి హరిప్రసాద్, గోపిడి దునుంజయ్ రెడ్డి, కల్లెడ గంగాధర్, పంబల శంకర్, ఆకుల నారాయణ, జవ్వాజి అదిరెడ్డి, జవ్వాజి రవి, వర్దినేని లింగరావు, సిరికొండ రాములు బోధసు రెడ్డి న్యావానంది శేఖర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాలు నాయక్ విజయంతో మొక్కుగా అమ్మవారికి 111 కొబ్బరికాయలు కొట్టిన నాగటి లింగయ్య

చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 6 చింతపల్లి గట్టులక్ష్మి(మైసమ్మ) దేవస్థానం వద్ద దేవరకొండ నియోజకవర్గం నుండి నేనావత్ బాలునాయక్ విజయాన్ని పురస్కరించుకొని మంత్రివర్గంలో చోటు దక్కాలని అమ్మవారికి మొక్కుబడిగా కాంగ్రెస్ కార్యకర్త నాగటి లింగయ్య మైసమ్మ తల్లికి 111 కొబ్బరికాయలు బుధవారంనాడు ప్రత్యేక పూజ నిర్వహించి టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి, ఎం పి టీ సి సదానందం, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,ఉపసర్పంచ్ సలీం, కాసారపు శ్రీనివాస్, ఎల్లెంకి రాధకిషన్, గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందు రవికుమార్, లష్కర్ జహంగీర్, ఎల్లేంకి శ్రీను, కొప్పుల శ్రీను, బండి సైదులు, ఆఫ్జల్, గుడెల్లి వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## పిలిస్తే పలికే నాయకుడు కాలే యాదయ్య.. అభినందించిన శంకర్ పల్లి మున్సిపల్ నాయకులు

శంకర్‌పల్లి: డిసెంబర్ 06: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య మకుటం లేని మహారాజు అని శంకర్‌పల్లి మున్సిపల్ ఎమ్మెల్యేగా మూడవసారి విజయం సాధించిన సందర్భంగా బుధవారం చించల్ పేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకుడు యాదయ్య అని వారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న గొప్ప నాయకుడు యాదయ్య అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు .వి మల్లికార్జున్. బి మధు . పి జయనంద్ ఉన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మిర్యాలగూడ డిసెంబర్ 6:- (వార్త మిర్రర్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం దళిత బహుజన సంఘాలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకోప్పుల సైదులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొండేటి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బొంగరాల మట్టయ్య, వెంకటయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దైద రవి, దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 6ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అధికారులు ప్రజాప్రతినిధులు బుధవారం నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, బుగ్గ రాములు, చర్ల పటేల్ గూడ సర్పంచ్ గీతా రామ్ రెడ్డి, ఎంపీటీసీ మంగా రవీందర్, ప్రేమ్ ఎంపీడీవో,ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ ఓటు హక్కును కల్పించిన గొప్ప మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, మొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ అన్నారు. పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ... అంబేద్కర్ కి నిజమైన నివాళులు ఈ సమాజంలో నివసించే ప్రజలందరికీ రాజకీయ సమానత్వం, ఆర్థిక సమానత్వం , సామాజిక సమానత్వం ఈ మూడు విషయాలు లభించినప్పుడే మనం అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. అంబేద్కర్ ఆయా మతాల, వర్గాలలో ఉండే అసమానతలను వ్యతిరేకించిన వ్యక్తి అని అంబేద్కర్ ఒక వర్గాన్ని ఒక మతాన్ని వ్యతిరేకించిన వ్యక్తి కాదు గాని, అంబేద్కర్ అన్ని వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మేధావి అని వారు కొనియాడారు. ఆనాడు మహిళా బిల్లు కోసం పార్లమెంట్లో కొట్లాడిన వ్యక్తి అంబేద్కర్ అని, కార్మికులకు 12 గంటల పనిని 9 గంటలకు కుదించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చివర దశరథ,రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్ , కౌన్సిలర్స్ మేతరి అనురాధ దర్శనం, కుంట విజయ శ్రీ గోపాల్ రెడ్డి , కోఆప్షన్ సభ్యులు కుతుబ్ అలీ, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు చెక్క బాల నరసింహ ,మాజీ వార్డ్ నెంబర్ కానాపురం దాస్, నాయకులు గుండా ధనరాజ్ , కొత్త కురుమ శ్రీశైలం, కొమ్మని దర్శన్, అజయ్ , చెక్క కిషన్ తదితరులు పాల్గొన్నారు.




## శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాలలో ఇన్నోవేషన్ ఫెస్ట్

శంకర్‌పల్లి: డిసెంబర్ 06: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బుధవారం సిజిఐ వారి భాగస్వామ్యంతో అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ వారి ఆధ్వర్యంలో స్టెమ్ స్పార్క్ ఇన్నోవేషన్ ఫెస్ట్ 2023-24 కార్యక్రమం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఈ ఫెస్ట్ వరంగల్, భద్రాచలం, సిద్దిపేట్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 16 జిల్లా పరిషత్, మరియు నూడల్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులు రూపొందించిన 50కి పైగా సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. వీటి పరిశీలనకు సి జి ఐ డైరెక్టర్ కిరణ్, టెకియాఫ్ టెక్నాలజీస్ ఫౌండర్, సి ఈ ఓవారి ఫీ మరియు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ బై జ్యూస్ సోనల్ గో వాస్తవ జడ్జిలుగా వ్యవహరించారు. ఇన్నోవేషన్ ఫెస్ట్ లో గెలుపొందిన విజేతలకు మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, సిఐ వినాయక్ రెడ్డిలు మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ సింగరేణి కాలనీ ఎల్లందు, రెండవ బహుమతి మోడల్ స్కూల్ శంకర్పల్లి, మూడవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ విజయనగర కాలనీ వారికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో సిజిఐ డైరెక్టర్ కిరణ్, సీసీఇ సి ఎస్ ఆర్ హైదరాబాద్ రమేష్, సిజిఐ సి ఎస్ ఆర్ హెడ్ సందిత, మెంబర్ రమేష్, మోడల్ స్కూల్ దౌల్తాబాద్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ, శంకర్పల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా.జి మహేశ్వర్ రావు, ఎల్ ఎల్ ఎఫ్ చీఫ్ మేనెజర్ రాజ్ కిషోర్, ఎల్ ఎల్ ఎఫ్ మేనేజర్ సమీర్ కుమార్, సిజిఐ ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఓయూలో యాదవ సంఘాల నేతల డిమాండ్

### ఓయులో ర్యాలీ నిర్వహించిన యాదవులు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ డిసెంబర్ 6...రాష్ట్ర మంత్రి వర్గంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చోటు కల్పించాలని యాదవ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద యాదవ విద్యవంతుల వేదిక, గొల్ల కురుమ విద్యార్థి సంఘం, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జేఏసీ, ఓయూ జాక్ తదితర సంఘాల ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్యను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు ఈరబోయిన నర్సింహయాదవ్. ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ ఎలేందర్ కుర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షలకు పైగ జానభ గల యాదవులకు కాంగ్రెస్ మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేను కోరారు. గత మంత్రి వర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి తలసాని శ్రీనివాసయాదవ్ కు మంత్రి వర్గంలో చోటు కల్పించిన్నట్లు గానే కాంగ్రెస్ పార్టీ నుంచి రాష్ట్రంలో ఎన్నికైన ఏకైక యాదవ ఎమ్మెల్యే, ఉన్నత విద్యావంతుడు బీర్ల ఐలయ్యకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నేతలు జూకంటి ప్రవీన్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, మహేందర్, పర్వతాలు, బీరప్ప, గట్టయ్య. సైదులు, పాండు తదితరు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 6 .... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని లాలాపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు, జేఏసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జేఏసీ చైర్మెన్ బండి రమేష్, తార్నాక జేఏసీ చైర్మన్ మహేష్ , బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కూరెల్లి నాగరాజు గౌడ్, మంత్రి వినోద్, రాజేష్ వైష్ణవ్, మంత్రి వినోద్,వరికుప్పల శ్యామ్ , డెంజిల్




# రాష్ట్రంలో జనవరిలోనే గ్రామ సర్పంచ్ ఎన్నికలు

## ఎన్నికలకు కసరత్తు ప్రారంభించిన ఈసీ

## జిల్లాల వారీగా నివేదిక కోరిన కమిషన్

ఈసికి పూర్తి వివరాలు పంపిన కార్యదర్శులు మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్, డిసెంబర్06:తెలంగాణలో త్వరలో మరో ఎన్నికల పండగ మొదలవనుంది.అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయో లేదో అప్పుడే గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. 2024 జనవరి లేదా ఫిబ్రవరిలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది.అందుకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది.సర్పంచుల పదవీ కాలం 2024 జనవరి 31వ తేదోతో ముగియనుంది.ఈ క్రమంలో సర్పంచులు,వార్డు మెంబర్ల రిజర్వేషన్లపై వివరాల కోసం జిల్లాల వారీగా నివేదిక కోసం ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. సర్పంచ్,వార్డ్ మెంబర్ల రిజర్వేషన్లపై వివరాలను గ్రామ కార్యదర్శులు ఎలక్షన్ కమిషన్ కు పంపించారు.ఆర్టికల్ 243ఈ(3)(ఏ) ప్రకారం గ్రామపంచాయితీల పదవీకాలం ఐదేళ్లు.పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలుపెట్టింది. తెలంగాణలో మొత్తం 12 వేలకు పైగా గ్రామ పంచాయితీలుండగా లక్షా 13 వేలకు పైగా వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.



# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు

చందంపేట డిసెంబర్ 06 వార్త మిర్రర్ :మాదిగ జేఏసీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు దేవరకొండ నియోజకవర్గం మాదిగ జేఏసీ అధ్యక్షుడు నాగిళ్ల రవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి జోహార్లు అర్పించినారు, ఈ సందర్భంగా నాగిళ్ళ రవి మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త సంఘ సంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి రాజ్యాంగ శిల్పి అని అలాంటి మహనీయులని మరవరాదని వారి ఆశయ సాధనకై యువత ముందుండడానికి చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు కార్యక్రమంలో నాగిళ్ల మహేష్ రాంబాబు ఎల్లయ్య గోవర్ధన్ అంజయ్య వెంకటయ్య నరసింహ శివ మహేష్ బుచ్చయ్య విజయ్ నాగరాజు రమేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..




# కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి

మిర్యాలగూడ, డిసెంబర్ 6:-( వార్త మిర్రర్)౹ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహెూన్నత వ్యక్తి, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న అంబేద్కర్ మహనీయుని అడుగు జాడలలో నడవడానికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ రామ్రెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ప్రోగ్రామ్ ఆఫీసర్లు యన్.కోటయ్య, జే.నరేందర్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని పాల్గొన్నారు.



# హెూంగార్డ్ దినోత్సవం రోజున మానసిక వికలాంగులకు పండ్లు అల్పాహారం అందజేసిన డి.ఎస్.పి వెంకటగిరి

మిర్యాలగూడ, డిసెంబర్ 6:- ( వార్త మిర్రర్)యుయుయు- మిర్యాలగూడ పట్టణం రవీంద్రనగర్ కాలనీలోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలలో 77వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినత్సవం బుధవారం జరిపారు. స్థానిక డీఎస్పి పి.వెంకటగిరి ముఖ్య అతిథిగా హాజరై మానసిక వికలాంగులకు పండ్లు, అల్పాహారం అందజేశారు. వికలాంగులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగుల మధ్య హెూంగార్డ్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల రక్షణ విధులే కాకుండా సామాజిక సేవ చేస్తారన్న భావన ప్రజల్లో కలుగుతుందని, సమాజ సేవలో ముందుండాలని కోరారు. కార్యక్రమంలో ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు రాఘవేందర్,ప్ నర్సింహారావు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, యువజన కాంగ్రెస్ నాయకుడు బత్తుల ప్రసన్నకుమార్ రెడ్డి, హెూం గార్డ్స్ సబ్ డివిజన్ అధ్యక్షుడు కొడిరెక్క కిరణ్, సర్కిల్ అధ్యక్షుడు వనం వెంకట్, నర్సింహ, సాయిరెడ్డి, కొండలు, మధు, వెంకన్న, గోపీ, వెంకటేశ్వర్లు, బాలాజీసింగ్, మహిళా హెూం గార్డు నీలా పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ :దేవరకొండలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణం లో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథాన్ని ఈ దేశ వాసులకు అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. బడుగు,బలహీన, అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిమ్న వర్గాల కోసం రిజర్వేషన్లు తీసుకువచ్చిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని, భారత జాతి గర్వించదగిన గొప్ప నాయకుడని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో అంబేద్కర్ సేవలను వాడుకొని కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానపరిచిందని కానీ భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించిందని, భారత పార్లమెంటులో అంబేద్కర్ యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ పట్ల భారతీయ జనతా పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వామ్యంలో కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య ఎస్సీ మోర్చా నల్గొండ జోనల్ ఇంచార్జ్ వస్కులసుధాకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ సముద్రాల సహదేవ్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చండీశ్వర్ ఉపాధ్యక్షులు గంజి హరి శేఖర్ రెడ్డి అర్థం రమేష్ ఎర్ర బిక్షపతి జూలూరు శ్రీను చిత్రం ఉదయ్ కర్నాటి సైదులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

## ఆధైర్య పడకుండా ప్రజా ఉద్యమాలు నడపాలి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 6:-( వార్త మిర్రర్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ప్రజలకు దగ్గర అయ్యేవిధంగా భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నడపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు ఎన్నికల్లో చివరి వరకు కాంగ్రెస్తో పొత్తు ఉంటుందని భావించామని పార్టీ కార్యకర్తల్లో కూడా పొత్తు ఉంటుందని భావించారని కానీ చివరి క్షణంలో ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ప్రజాక్షేత్రంలో పోటీ చేశామని ప్రజలు తమను నమ్మలేదని చెప్పారు. ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల అతనిపై సానుకూలత నెలకొందని ఆ కోణంలోనే ఆ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. ఓటింగ్ క్రాస్ అయితే బీఆర్ఎస్ అభ్యర్థి ఎక్కడ గెలుస్తారనే అపనమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించారని చెప్పారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నడుపుతామని చెప్పారు కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వంకు, స్థానిక ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు పరచాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి వినోద్ నాయక్, వరలక్ష్మి, రొంది శ్రీనివాస్, తిరుపతి రామ్మూర్తి, పగిదోజు రామ్మూర్తి, సైదులు, వీరాచారి పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా పనిచేయాలి... కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్ వార్త మిర్రర్ డిసెంబర్ 6.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి



వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 06చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ 67వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల నరసింహ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను ప్రతి పౌరుడు తెలుసు కోవాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. సెక్రటేరియట్ ముందు అంబేద్కర్ 125 ల విగ్రహం పెట్టడం అనేది ఎంతో గర్వకారణం అని కొనియాడారు. చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఉదరియాదయ్య, ఆరుట్ల యాదయ్య, పురు యాదయ్య, ఆరుట్ల లింగస్వామి,బోదుల స్వామి, ఉదరి నరేష్, బోదుల మురళి, జీవన్, పరమేష్, రాకేష్,గణేష్, శశికిరణ్,తదితరులు పాల్గొన్నారు..

# దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్



దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ :లంబాడిల ఐక్యవేదిక దేవరకొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ బాలకృష్ణ నాయక్, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి జరుపుల లక్ష్మి తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ వర్ధంతి సందర్భంగా దేవరకొండ బస్టాండ్ సెంటర్ వద్ద పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరంవెనకబడ్డ దేవరకొండ గిరిజన ప్రాంతం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలు నాయక్ భారీ మెజారిటీతో రెండవ సారి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వారికి గిరిజన మంత్రిగా అవకాశం కల్పించాలని వెనకబడ్డ దేవరకొండ గిరిజన ప్రాంతాన్ని ఐటీడీఏ ఇచ్చి అభివృద్ధి పథంలో నడిచేలా నూతన ప్రభుత్వం లో అవకాశం కల్పించాలని లంబాడీల ఐక్యవేదిక ద్వారా కోరుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచంద్రు నాయక్, మాజీ ఎంపీటీసీ సంగు నాయక్, విద్యార్థి ఉద్యమ నాయకులు నేనావత్ పాండునాయక్, చరణ్, కేతావత్ శేఖర్, కొర్ర మహేందర్ నాయక్ ఉపసర్పంచ్, కేతావత్ గణేష్, పాత్లవత్ నరేష్, రాజు, చరణ్ పాల్గొనడం జరిగింది.




# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 06 వార్త మిర్రర్ :భారత రాజ్యాంగ నిర్మాత, దేశంలో అట్టడుగు వర్గాల ఆశ జ్యోతి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి గారు అనంతరం ఆయన మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, కార్యవర్గ సభ్యులు వలమల్ల ఆంజనేయులు,ఎండి మైనోద్దీన్,ఎండి వహాబ్,పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,జక్క మాధవ రెడ్డి, సహాయ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నాగేష్, నాయకులు నీల వెంకటయ్య, అలమోని మల్లయ్య,కె ఆనంద చారి, జక్క కృష్ణారెడ్డి,జాకీర్, మల్లచారి,బక్కయ్య, మల్లేష్ పాల్గొన్నారులి



# శ్రీ శ్రీ శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయలో అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 06 శ్రీ శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఉబ్బు వరమ్మ-వెంకటయ్య15వ వార్డు కౌన్సిలర్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ దిన దిన అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలోని ఇంత పెద్ద అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవడం మన అదృష్టం ఈ దేవాలయం ఈ పట్టణం దినదిన అభివృద్ధి చెంది ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి అన్నారు. కేరళలో కొలువైన అయ్యప్ప స్వామినీ మనం దర్శించుకొని కోరికలు కోరుకుంటే భక్తుల కోరికలు నెరవేర్చే కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఏడో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల,అయ్యప్ప దేవాలయం కమిటి అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,అయ్యప్ప దేవాలయం మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ, గురుస్వామి తూర్పాటి శంకర్, గురుస్వామి చింతల సాయిలు, సుక్క సుదర్శన్,అంతటి రాము,బొడ్డు రాజేందర్ రెడ్డి,చింతల సుధాకర్ రెడ్డి, తిరందాసు జగన్నాథం, గోశిక రాజేందర్,జిల్లా మురళి,మాదాని సంపత్, గార్లు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

## తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన యువతీ యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అలాగే తల్లి, తండ్రి, భార్యకు 25వేల నెలవారీగా అమరవీరుల గౌరవ పెన్షన్ అందజేస్తున్నట్లు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో రూపొందించారని, అదేవిధంగా ఉద్యమ కాలంలో పాల్గొన్న యువతపై ఉన్న కేసులు ఎత్తివేత, ఉద్యమకారులుగా గుర్తించి 250 గజాల స్థలం, జూన్ రెండు నాటికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు, గౌరవభృతి ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు బోసుపల్లి వీరేష్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నేడు ఎల్బీ స్టేడియంలో జరగబోయే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామం నుండి 15 మందితో బయలుదేరుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.



# రాయికల్ పట్టణంలో ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 6రాయికల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆరట్టు ఉత్సవాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. స్వామివారిని పల్లకీ రథం లో ఆసీనులు గావించి సంకీర్తనలు పాడుతూ పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించారు. ఆలయం నుండి గాంధీ చౌరస్తా మీదుగా పాత బస్టాండు, శివాజీ చౌరస్తా, పటేల్ కూడలి వరకు స్వామివారి యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే బాలు నాయక్ కు శుభాకాంక్షలు తెలిపినజెడ్పి ఫ్లోర్ లీడర్ ఏవి రెడ్డి

పీ. ఏ.పల్లి డిసెంబర్ 06 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో కలిసి మాజీ మంత్రి సీఎల్పీ నాయకులు కుందూరి జానారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినజెడ్పి ఫ్లోర్ లీడర్ పీఏ పల్లి టైగర్ ఏవీ రెడ్డి.ఈ సందర్భంగా వారితో నియోజకవర్గ సమస్యలపై కులంకషంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్,చందంపేట మండలం పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.



## అంబేడ్కర్ కు ఘన నివాళులు

మందమర్రి డిసెంబర్ 6: వార్త మిర్రర్భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణం లో బుధవారం దళిత సంఘాలు,వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణం లోని సింగరేణి ఉన్నత పాఠశాల ముందు ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు రాజకీయ,స్వచ్చంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళి

వార్త మిర్రర్ జడ్చర్ల రాజాపూర్ మండల పరిధిలోని చొక్కంపేట్ గ్రామంలో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సమ సమాజ స్వప్నికుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్, బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి గణ నివాళులు అర్పించిన చోక్కంపేట్ గ్రామ సర్పంచ్, మంచాల కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి బాలానగర్ మండల్ ఇంచార్జి నరిగె యాదయ్య.వార్డు సభ్యులు, వన్నె రాజు మంచాల నర్సింహ, బత్తుల యదయ్య,, బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎం డి.అజీమ్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్ డీలర్ ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంచాల నరసింహ ,మంచాల రాజు, ఆవులమంద గణేష్, పురుగుల చెన్నయ్య,శాతం సాయిరాం, మంచాల ఆంజనేయులు, శంకర్, చెన్నయ్య,యాదయ్య, భీమయ్య, చంద్రమౌళి, లక్ష్మీనారి, యాదయ్య, రామస్వామి, నోంష్,ముష్టి శీను, రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



## ఇల్లు లేని పేదలకు ప్రతి నెల రూ.వేయి భోగవిల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ సహాయం

మిర్యాలగూడ, డిసెంబర్ 6:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ భోగవిల్లి వెంకటరమణ చౌదరి తన సతీమణి జ్ఞాపకార్థం భోగవిల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ ను బుధవారం ప్రారంభించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇల్లు లేక కిరాయి ఇళ్లల్లో ఉంటున్న పేదల కోసం ఆవాస భరోసా అనే పథకం ప్రారంభించి 25 ఇల్లు లేని పేద కుటుంబాలకు ప్రతి నెల 1,000 రూపాయలు అందించే విధంగా ఆవాస భరోసా కార్డులు డిసెంబర్ నెలకు సంబంధించిన మొత్తం అందించారు. ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ మరియు ఫౌండేషన్ చైర్మన్ భోగవిల్లి వెంకటరమణ చౌదరి తెలిపారు.

## కాంగ్రెస్-సిపిఐ కూటమి గెలుపులో విద్యార్థి, నిరుద్యోగులే కీలకపాత్ర

### విద్యార్థుల నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలి

### ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ అధ్యక్షులు - ఏ.విజయ్ చారీ



కొత్తూరు వార్త మిర్ర డిసెంబర్ 6రాష్ట్రంలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్నవిద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి, కాంగ్రెస్, సిపిఐ కూటమిని గెలిపించడంలో విద్యార్థి, నిరుద్యోగులే కీలకపాత్ర పో షించారని ఎఐఎస్ఎఫ్ షాద్నగర్ అధ్యక్షులు ఏ.విజయ్ చారీ అన్నారు. విద్యార్థుల పట్ల సిఎం కెసిఆర్ కక్షపూరితంగా వ్యవ హరించారని, విద్యకు నిధులు ఇవ్వకపోగా, ఫీజురియింబర్స్మెంట్ చేయ లేదని మండిపడ్డారు. ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా, నిరుద్యోగ భృతిని అమలు చేయకుండా 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారి మండిపడ్డారు. కొత్తగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభు త్వం విద్యార్థి, నిరుద్యోగుల సంక్షేమాన్ని కాపాడాలని, నిరుద్యోగులకు అండగా ఉండాలని, విద్యారంగం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు.



## పసిడి పరుగుకు బ్రేక్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: బంగారం ధరల పెరుగుదలకు బ్రేక్పడింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన పసిడికి అంతర్జాతీయ మార్కెట్లు బ్రేక్వేశాయి. గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ పడిపోవడం, ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకుంటుండటంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్మెంట్లను పసిడి నుంచి ఇతర వాటికి మళ్లించడంతో దేశీయంగా బంగారం ధర వెయ్యి రూపాయల వరకు దిగొచ్చింది. ఢిల్లీలో అయితే తులం బంగారం ధర రూ.1,050 తగ్గి రూ.63,250కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ధర రూ.64,300గా ఉన్నది. పసిడితోపాటు వెండి భారీగా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ధర ఏకంగా రూ.1,700 తగ్గి రూ.78,500కి జారుకున్నది. మరోవైపు, హైదరాబాద్లో 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.1,090 దిగి రూ.63,110కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,000 తగ్గి రూ.57,850 దిగొచ్చింది. రూ.2,100 తగ్గిన కిలో వెండి రూ.81,400 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో బేరిష్ ట్రెండ్ కొనసాగడం వల్లనే దేశీయంగా ధరలు దిగొచ్చాయని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీ సీనియర్ ఉన్నతాధికారి సామ్యూల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,037 డాలర్లకు, వెండి 24.50 డాలర్ల వద్ద ఉన్నది.




## జూన్‌దాకా వడ్డీరేట్లు తగ్గవు!

### రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్షపై డ్యూయిష్ బ్యాంక్

ముంబై, డిసెంబర్ 6: వచ్చే ఏడాది జూన్ వరకు కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ తగ్గించకపోవచ్చని, అవి యథాతథంగానే ఉంటాయని విదేశీ బ్రోకరేజీ దిగ్గజం డ్యూయిష్ బ్యాంక్ తాజాగా అభిప్రాయపడింది. బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష మొదలైన నేపథ్యంలో ఈసారి కూడా మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) రెపోరేటు జోలికి వెళ్లకపోవచ్చనే డ్యూయిష్ బ్యాంక్ అంచనా వేసింది. మూడు రోజులు సాగే ఈ ద్రవ్యసమీక్షలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం ఆర్బీఐ గవర్నర్ దాస్ ప్రకటించనున్నారు. 'ఇప్పటికే రెపోరేటు గరిష్ఠ స్థాయిలో ఉన్నది. ఇంకా దీన్ని ఆర్బీఐ పెంచకపోవచ్చు. అలాగే ద్రవ్యోల్బణ పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడప్పుడే రెపోను తగ్గించకపోవచ్చు. దీంతో ఇప్పటికైతే కీలక వడ్డీరేట్లు యథాతథంగానే ఉంటాయని చెప్పవచ్చు' అని తమ తాజా రిపోర్టులో డ్యూయిష్ బ్యాంక్ పేర్కొన్నది. ఈ ఏడాది ఫిబ్రవరిలో చివరిసారిగా రెపోరేటును ఆర్బీఐ పెంచింది. మళ్లీ అప్పట్నుంచి జరిగిన ద్రవ్యసమీక్షల్లో దాని జోలికి సెంట్రల్ బ్యాంక్ వెళ్లనేలేదు. దీంతో ప్రస్తుతం రెపోరేటు 6.5 శాతం వద్ద ఉన్నది. ఈసారి కూడా అక్కడే ఉంటే.. వరుసగా ఐదో ద్రవ్యసమీక్షలోనూ వడ్డీరేట్లు యథాతథంగానే ఉన్నాయని చెప్పుకోవచ్చు.

**7 ట్రిలియన్ డాలర్లకు..**

2030 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 7 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని ఈ సందర్భంగా డ్యూయిష్ బ్యాంక్ అంచనా వేసింది. తలసరి ఆదాయం కూడా 4,500 డాలర్లను తాకవచ్చని అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్, జర్మనీలను అధిగమించి భారత్ నిలబడగలదన్న విశ్వాసాన్ని కనబర్చింది. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25) దేశ జీడీపీ 6.3 శాతంగా ఉండొచ్చని, ఆపై ఆర్థిక సంవత్సరం (2025-26) 6.2 శాతానికి పడిపోవచ్చని అంచనా వేసింది. కఠిన ద్రవ్య విధానమే ఇందుకు కారణమన్నది. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) వృద్ధిరేటు 6.8 శాతంగా ఉండే వీలుందని చెప్పింది.

**2024 ద్వితీయార్ధంలో 75 బేసిస్ పాయింట్లు తగ్గొచ్చు**

వచ్చే ఏడాది జూన్ నుంచి వడ్డీరేట్ల కోతకు ఆర్బీఐ దిగే వీలుందని అంచనా వేస్తున్న డ్యూయిష్ బ్యాంక్.. 2024 మొత్తంగా రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు (ముప్పావు శాతం) తగ్గడానికి అవకాశాలున్నాయని చెప్తున్నది. అలాగే 2025లో మరో పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) తగ్గడానికి ఆస్కారమున్నట్టు పేర్కొంటున్నది. నిజానికి వచ్చే ఏడాదే ఒక శాతం మేర తగ్గవచ్చని ఇంతకుముందు అంచనాలో డ్యూయిష్ బ్యాంక్ ప్రకటించింది. అయితే ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు 2024 జూన్ నుంచి తగ్గడం మొదలయ్యే వీలుండటంతో ఈసారి తమ అంచనాను సవరించింది. మొత్తానికి వచ్చే ఏడాది మార్చికల్లా రెపోరేటు 5.50 శాతానికి దిగొస్తుందన్న ఆశాభావాన్ని డ్యూయిష్ బ్యాంక్ వ్యక్తం చేస్తున్నది. అయినప్పటికీ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలు అనుకున్న రీతిలో లేకపోతే.. ఆర్బీఐ వడ్డీరేట్ల తగ్గింపూ ఆలస్యం కావచ్చన్న సంకేతాలనిచ్చింది.

# ఐదేండ్ల రైటాఫ్ 10.57 లక్షల కోట్లు

### బ్యాంకులు రద్దుచేసిన రుణపద్దు

### అందులో సగం భారీ పరిశ్రమలవే

### పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం వెల్లడి




న్యూఢిల్లీ, డిసెంబర్ 5: గడిచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లో దేశీయ బ్యాంకులు రూ.10.57 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్‌కు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. కాగా, రైటాఫ్ చేసిన రుణాల్లో రూ.5.52 లక్షల కోట్లు భారీ పరిశ్రమలకు చెందినవేనని రాజ్యసభలో ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ సమాధానమిచ్చారు. 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వివరాల ప్రకారం దేశంలోనిషెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో (2018-19 నుంచి 2022-23 వరకు) రూ.10.57 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి' అని వివరించారు.

**లక్ష కోట్లకు చేరువలో..**

బ్యాంకులను మోసం చేసి తీసుకున్న రుణాల్లో రూ.93,874 కోట్లను ఈ ఐదేండ్లలో ఆయా బ్యాంకులు రైటాఫ్ చేసినట్టు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఎంతకీ వసూలు కాని రుణాలు మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్పీఏ)గా మారాయన్న మంత్రి.. వాటి వసూలుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే గడిచిన ఐదేండ్లలో రూ.7.15 లక్షల కోట్లను వసూలు చేశామని పేర్కొన్నారు.

**రూ.15,184 కోట్లు**

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీసుకున్న చర్యలతో ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఈ నెల 1నాటికి రూ.15,184 కోట్లు వచ్చాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులపై నమోదైన కేసుల్లో వారి ఆస్తులను ఈడీ జప్తు చేసిందని రాజ్యసభకు మంత్రి తెలియజేశారు. ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి 13,978 రుణ ఖాతాలపై రికవరీ కోసం లీగల్ సూట్స్ దాఖలయ్యాయని, ఇందులో 11,483 కేసుల్లో సర్ఫేసీ చట్టం కింద చర్యలు తీసుకున్నామని, 5,674 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. ఈ క్రమంలోనే మొత్తం రూ.33,801 కోట్ల రికవరీ జరిగిందన్న మంత్రి.. పీఎంఎల్ఏ కింద రూ.15,186.64 కోట్లు వచ్చాయని, వీటిలో రూ.15,183.77 కోట్లు ప్రభుత్వ బ్యాంకులకు ఇచ్చామని వివరించారు. అలాగే గత రెండు ఆర్థిక సంవత్సరాల నుంచి ఎన్పీఏ ఖాతాలు తగ్గుతున్నాయని, 2.19 కోట్ల నుంచి 2.06 కోట్లకు వచ్చాయని చెప్పారు. ఈ ఖాతాల మొత్తం విలువ చూసినా రూ.7.41 లక్షల కోట్ల నుంచి రూ.5.72 లక్షల కోట్లకు తగ్గాయని వివరించారు.

# సినిమా





## అక్క పాత్రకు నయనతార షిఫ్ట్

సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పిలుచుకునే నయనతార రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ కెరీర్ ని అనుభవించాక కూడా తన డిమాండ్ ని అలాగే మైంటైన్ చేయడం చిన్న విషయం కాదు.ఒకప్పటిలా తెలుగులో ఫాలోయింగ్ లేకపోయినప్పటికీ సరైన హిట్టు పడితే మళ్ళీ కంబ్యాక్ అవ్వడం పెద్ద విషయం కాదు. స్టార్ హీరోల పక్కన హీరోయిన్ లేదా తన మీద టైటిల్ రోల్ నడిచే ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చిన నయన్ ఈ రెండు కాకుండా వేరే పాత్రలు పోషించిన దాఖలాలు లేవు. తాజాగా భర్త కం దర్శకుడు విగ్నేష్ శివన్ కోసం ఓ మెట్టు దిగి అక్కయ్య పాత్రకు ఒప్పుకున్నట్టు కోలీవుడ్ టాక్. లవ్ టుడే రూపంలో తక్కువ బడ్జెట్ లో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు కం హీరో ప్రదీప్ రంగనాధన్ కథానాయకుడిగా విగ్నేష్ శివన్ ఓ సినిమా ప్లాన్ చేశాడు. దేవర ఫేమ్ జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా ఒప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తన అక్కయ్యగా చాలా ముఖ్యమైన క్యారెక్టర్ కు భార్య నయనతారని అతను లాక్ చేసుకున్నట్టు సమాచారం. పేరుకి అలా వినిపించినా కథలో చాలా ప్రాధాన్యం ఉంటుందట. ఆమెకు జోడిగా ఇంకో హీరో ఉండకపోవచ్చని అంటున్నారు. అంతులేని కథలో జయప్రద తరహాలో పవర్ ఫుల్ క్యారెక్టరైజేషన్ డిజైన్ చేశారట. ఇదింకా అఫీషియల్ గా కన్ఫర్మ్ చేయలేదు. ఇద్దరు పిల్లలకు తల్లయ్యాక నయనతార సినిమాలు ఎక్కువ ఒప్పుకోవడం లేదు. ఇప్పుడొచ్చిన ప్రతిపాదన కూడా స్వయానా భర్తదే కాబట్టి నో అనకపోవడానికి అదే కారణం అయ్యుండొచ్చు. లవ్ టుడే తర్వాత హీరోగానే ఎక్కువ ఆఫర్లు వస్తుండటంతో ప్రదీప్ రంగనాధన్ ఆ దిశగానే కెరీర్ ప్లాన్ చేసుకుంటున్నాడు. విగ్నేష్ కు భారీ బ్లాక్ బస్టర్ దక్కి చాలా గ్యాప్ వచ్చేసింది. అజిత్ తో చేయి దాకా వచ్చిన సినిమా చివరి క్షణంలో చేజారిపోవడంతో ఆశలన్నీ దీని మీద పెట్టుకున్నాడు. ఏ మాత్రం తేడా కొట్టినా స్టార్ హీరోల నుంచి పిలుపులు రావు.



## ప్రియాంక చోప్రా.. నకిలీ వీడియో వైరల్

ఇంటర్నెట్ డెస్క్: డీప్ ఫేక్ వీడియోలను నివారించడానికి ఓవైపు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ.. మరోవైపు సినీ తారలు దీని బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రాకు సంబంధించిన డీప్ ఫేక్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రియాంక గతంలో మాట్లాడిన ఓ వీడియోలో ఆమె ముఖం మార్చకుండా అందులోని వాయిస్‌ను కొందరు ఆకతాయిలు మార్చారు. ఆమె ఓ నకిలీ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు లిప్‌సింక్ చేశారు. ఆమె తన వార్షిక ఆదాయాన్ని వెల్లడించిన్నట్లు ఆ వీడియోను రూపొందించారు. ఒక బ్రాండ్ కారణంగా 2023లో తన వార్షిక ఆదాయం భారీగా పెరిగిందని.. అందరూ దాన్ని ఉపయోగించాలని ప్రియాంక చెప్పినట్లు క్రియేట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. దీనిపై పలువురు స్పందిస్తూ.. ఇలా చేయడం దారుణమంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఇటీవల రష్మిక డీప్ ఫేక్ వీడియో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అలియా భట్, కాజోల్, కత్రినా కైఫ్‌ల డీప్ ఫేక్ వీడియోలు ఆందోళన కలిగించాయి. వీటిపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిని నివారించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మరోవైపు కేంద్ర ఐటీ శాఖ కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. డీప్ ఫేక్ వీడియోలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపింది.

## ఆనిమల్ బ్యూటీకి స్టార్ డైరెక్టర్ ఆఫర్?

ప్రస్తుతం బాలీవుడ్ మార్కెట్ దగ్గ దుమ్ము లేపుతున్న సరికొత్త భారీ ప్రాజెక్ట్ 'ఆనిమల్' కోసం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కాగా ఈ చిత్రాన్ని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించగా బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా అయితే నటించింది. మరి ఈ చిత్రంలో వీరితో పాటుగా మరో హైలైట్ అయ్యింది. బాలీవుడ్ యంగ్ బ్యూటీ త్రిప్తి దిమిరి కూడా అని చెప్పాలి. ఆమె చేసిన పాత్రకి ఆడియెన్స్ లో క్రేజీ రెస్పాన్స్ రాగా ఆమెకి ఈ సినిమా దెబ్బతో భారీ ఆఫర్లు వచ్చాయని టాక్ స్టార్ట్ అయ్యింది. మెయిన్ గా తెలుగు నిర్మాతలు ఆమెని తమ హీరోయిన్ గా చేయాలని గట్టిగానే ట్రై చేస్తున్నారనీ టాక్ వచ్చింది. అయితే ఈమె ఆల్రెడీ టాలీవుడ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి హీరో రవితేజ కాంబినేషన్ లో సినిమాకి లాక్ అయ్యింది అని గాసిప్స్ మొదలయ్యాయి. మరి ఈ టాక్ లో ఎంతవరకు నిజం ఉంది అనేది పక్కన పెడితే అసలు ఈ కాంబినేషన్ నే వద్దు అని మూవీ లవర్స్ అనుకుంటున్నారు. అనిల్ రావిపూడి సినిమాలు కోసం తెలిసిందే, ఎక్కడ ఆమెని క్రింజ్ కామెడీ రోల్స్ లో చూపిస్తాడో అని చాలా మంది భయపడుతున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ కాంబినేషన్ వార్తల్లో ఎలాంటి నిజం లేదని సినీ వర్గాలు చెప్తున్నాయి. కేవలం రూమర్స్ మాత్రమే అని ఎవరో స్ప్రెడ్ చేసింది తప్ప అందులో ఎలాంటి నిజం లేదని చెప్పాలి. కాగా ఇప్పుడు రవితేజ నటిస్తున్న భారీ సినిమా "ఈగిల్" రిలీజ్ తో సిద్ధంగా ఉన్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038